## కరెంటుపై కాంగ్రెస్‌ది మోసపూరిత వైఖరి



దామెర : కాంగ్రెస్ మూడు గంటల కరెంటు ఓ మోసపూరితం. ఆ పార్టీ హయాంలో అచ్చిరాని కరెంటుతో మోటార్లు కాలిపోయేవి. వాటి రిపేర్‌కు డబ్బులు లేక అప్పులు చేసేవాళ్లం. అప్పటికే పంటలకు నీరు అందక ఎండిపోయేవి. తీసుకువచ్చిన అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడేవాళ్లం. కొంత మంది రైతులు బావుల కాడనే ఆత్మహత్యలు చేసుకునేవారు. దీనంతటికి కారణం కాంగ్రెస్సే. రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ సార్ 24 గంటల కరెంటు ఇస్తున్నరు. నీరు పుష్కలంగా ఉండడంతో దిగుబడి కూడా పెరిగింది. కాంగ్రెస్ వాళ్లు ఇస్తామంటున్న మూడు గంటల కరెంటుతో రైతులకు మళ్లీ పాత రోజులే వచ్చి ఆత్మహత్యలు జరిగే పరిస్థితి దాపురిస్తది. కాంగ్రెస్‌ను ఎట్టిపరిస్థితుల్లో నమ్మం.

**- పాకాల రంగారెడ్డి , రైతు, కోగిల్వాయి**

## ధరణిని రద్దు చేస్తే మళ్లీ దళారీ వ్యవస్థే



ఆత్మకూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. దీంతో దళారుల ప్రమేయం లేకుండా పావు గంటలోనే భూమి రిజిస్ట్రేషన్ అయిపోతాంది. రైతుల భూములకు భద్రత కల్పించింది సీఎం కేసీఆర్ సారే. అలాంటి ధరణిని రద్దు చేస్తే గ్రామాల్లో మళ్లీ దళారీ వ్యవస్థ పెరుగుతుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు తగిన బుద్ధి చెబుతారు. ఇప్పుడు అందరం వ్యవసాయాన్ని ఎంతో సంతోషంగా చేసుకుంటున్నాం. అదే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వ్యవసాయం చేయాలంటే భయమేసే పరిస్థితి వస్తుంది. మళ్లీ వలస బతుకులే దిక్కవుతాయి.

**- ఎన్నపురెడ్డి రాజిరెడ్డి, రైతు, నీరుకుళ్ల**





పులిగిల్లలో సర్పంచ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పబ్బు రవి

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నడికూడ, నవంబర్ 22 : మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు, గౌడ సంఘం అధ్యక్షుడు పబ్బు రవి మంగళవారం రాత్రి సర్పంచ్ పాలకుర్తి సదానందం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని చూసి అందరూ బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొల్లె భిక్షపతి, ఏఎంసీ డైరెక్టర్ నల్ల రాజిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇనుగాల ఐలోని, ప్రధాన కార్యదర్శి అల్లె మహేందర్, సురబు లక్ష్మణ్ పాల్గొన్నారు.



గవిచర్లలో ధర్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న రజక సంఘం సభ్యులు

## బీఆర్ఎస్‌కు రజక సంఘం మద్దతు

సంగెం, నవంబర్ 22 : పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికే ఓట్లు వేస్తామని రజక సంఘం సభ్యులు మద్దతు ప్రకటించారు. గవిచర్ల గ్రామంలో రజక సంఘం బాధ్యుడు అలుగునూరి రమేశ్ ఆధ్వర్యంలో రజకులు సమావేశమై ఏకగ్రీవంగా బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికే ఓట్లు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ దొనికెల రమ–శ్రీనివాస్, ఉప సర్పంచ్ చెన్నూరి యాకయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు పత్తిపాక రమేశ్, మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్, గ్రామ ఇన్‌చార్జి దోపతి సమ్మయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సంగెం/నడికూడ/ఖిలావరంగల్, నవంబర్ 22 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీపీఎం సరిత సూచించారు. మండలంలోని పల్లార్‌గూడలో సంఘమేశ్వర మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఫ్ పీసీ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఏపీఎం కిషన్, ఎఫ్‌పీసీ అధ్యక్షురాలు లక్ష్మి, సీసీ బొజ్జ సురేశ్, మేనేజర్ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి అజయ్, వీవోఏలు యాకయ్య, వాణి, సరిత, సభ్యులు జ్యోతి, విగీత, సృజన, కవిత పాల్గొన్నారు. అలాగే, నడికూడ మండలంలోని నడికూడ, రాయపర్తి గ్రామాల్లో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఏవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఏపీవో రమాదేవి, సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ 17వ డివిజన్‌లోని బొల్లికుంటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో సత్యప్రకాశ్ ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, సోల్తీ భూమాత, వేమనరెడ్డి, సోల్తీ నరేందర్, భాస్కర్, ముత్యాలు, ఎల్లయ్య, మోహన్‌బాబు, సమ్మయ్య, భువనగిరి యాదగిరి, స్వామి, సమ్మక్క, అభినేత్రి, రాజు, రవీందర్, రవికుమార్. అఖిల్, వెంకన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్లు, పెన్నుల పంపిణీ

దామెర, నవంబర్ 22 : ఊరుగొండ గ్రామానికి చెందిన సాంబారి నాగరాజు స్మారకార్థం అతడి స్నేహితులు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక, హైస్కూల్‌లో విద్యార్థులకు పండ్లు, పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. పిండి స్వామి, నల్ల ప్రణయ్, జన్ను వినిత్‌కుమార్, జన్ను కిశోర్, గురిజాల శరత్, జనుపాల రాజు, బుస రాకేశ్, నూకల నాగరాజు, నవీన్, శివ, చరణ్, రంజిత్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- పార్టీలో చేరిన పలువురు నాయకులు



బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న, అతడి అనుచరులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ, నవంబర్ 22 : బీఆర్ఎస్‌తోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. గ్రేటర్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న(రాజ్‌కుమార్) తన అనుచరులు 300 మందితో కలిసి ఆ పార్టీకి రాజీనామా చేసి, బుధవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి చల్లా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను మెచ్చి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరుతున్న వారందరినీ తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటానన్నారు. పాత కొత్త తేడా లేకుండా అందరూ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. పరకాలలో కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణకు వారు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రజలు ఆ పార్టీని నమ్మే స్థితిలో లేరన్నారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలని చల్లా కోరారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ నాయకులు గోదాసి వీరేశం, బైకాని శివ, పవన్, అనిల్, గట్టికొప్పుల సునీల్, ముస్కు కట్టయ్య, బండి మల్లేశం, శ్రీలం పూర్ణచందర్, శివరాత్రి కృష్ణ, రియాజ్, హేమలత, ముద్దసాని ఇందిర, తిరుపతిరెడ్డి, రాధాకృష్ణ, విష్ణు, శ్రీరామ్‌తో పాటు మరో 300 మంది ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలిరాజయ్య, నాయకులు కిశోర్‌కుమార్, పిట్టల రాజు, మల్లేశం, బొల్లం రాజయ్య, నాగరాజు, శ్రీధర్, రాజు పాల్గొన్నారు.

**పోతురాజుపల్లి కాంగ్రెస్ నాయకులు**

గ్రేటర్ 15వ డివిజన్ పోతురాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సునీల్, గణేశ్, వాసు, సందీప్, ప్రవీణ్, జోసాబ్, సన్నీ ప్రవీణ్‌తో పాటు 20 మంది ఉన్నారు. కార్యక్రమంలో ఎల్లగొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'అభ్యర్థులు ఎన్నికల ఖర్చు చూపించాలి'

పరకాల, నవంబర్ 22 : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తాము చేస్తున్న ఖర్చును ఎన్నికల సంఘం నిర్ణయించిన ధరల మేరకు చూపించాలని వ్యయ పరిశీలకుడు రాహుల్ పంజాబ్‌రావు గవాండే తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో పలు పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యయాన్ని పరిశీలించారు. ఒక అభ్యర్థి ఎన్నికల వ్యయం గరిష్టంగా రూ.40లక్షలు మించవద్దన్నారు. ఒకవేళ మించితే వారిని అనర్హులుగా ప్రకటించనున్నట్లు తెలిపార. కర పత్రాలు, ఇతర పోస్టర్లను అనుమతి తీసుకున్న తర్వాతనే వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఆర్వో కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'గొడవలకు దూరంగా ఉండాలి'

గీసుగొండ, నవంబర్ 22 : ఎన్నికల వేళ ఎవరూ గొడవల్లో పాల్గొన్న కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రామకృష్ణ తెలిపారు. మొగిలిచెర్ల గ్రామంలో పోలీసు జాగృతి కళాబృందంతో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు గొడవలకు దూరంగా ఉండాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని తెలిపారు. బాల్య వివాహాలకు చేయడం నేరమన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకన్న, శ్వేత పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డిని మూడోసారి ఆదరించాలి

**గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్ : చల్లా ధర్మారెడ్డిని గెలిపించుకోవాలని కోరుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బుధవారం పెంచికలపేటలో చల్లా జ్యోతి ప్రచారం నిర్వహించారు. అలాగే, నడికూడలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు, సంగెం మండలం వెంకటాపురం, గవిచర్లలో జడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ దొనికెల రమ–శ్రీనివాస్, వెంకటాపురంలో సర్పంచ్ పూజారి ఉమాదేవి–గోవర్ధన్‌గౌడ్, ఊరుగొండలో సిలివేరు నర్సయ్య ఆధ్వర్యంలో, మొగిలిచెర్లలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.



ఆత్మకూరు : పెంచికలపేటలో ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి



గీసుగొండ : మొగిలిచెర్లలో ధర్మారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న చింతం సదానందం



నడికూడ : మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



సంగెం : వెంకటాపురంలో వృద్ధురాలికి కారు గుర్తును చూపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దామెర : ఊరుగొండ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు